# నా కథ వేయురూ?

## 1

నమస్కారం ఆఫీసులోకి అడుగుపెడుతూ అన్నది నిరంజని

సంపాదకుడు తలెత్తిచూశాడు.

షష్ఠిపూర్తి అయివుండచ్చు అనుకున్నాడు యేమైనా ప్రచురించాలేమో ఖర్మ ఇంకా కీర్తి కాపాడుకోవాలనే ఆశ! మూడవ తరం చూసి వుండచ్చు పెళ్లీడొచ్చిన మనమరాలుండాలే సంబంధాలు అన్వేషిస్తూ పొద్దుపుచ్చుకోవచ్చునే అనుకున్నాడు సంపాదకమహాశయుడు ఫార్మల్‌గా అలాకూచోండి. అన్నాడు. ఆమెకూచున్నది ఆగంతకురాల్ని పరిశీలించాడు కళ్లద్దాలలోంచి పవర్‌ఫుల్‌మనిషేమో ఖర్మ-అదీకాకపోతే మరిచి సిఫారిస్ తెచ్చుకోగలదేమో ఖర్మ! యేదియేమైనా నిరాశపరచకుండా యీమెని వంపేసేమార్గం కనుగొనాలి. ప్రెస్‌కి వంపాల్సినవి యెమర్జన్సీ కేసుల్లాగా, యిప్పటికేనా తలవెంట్రుకలన్ని వున్నాయి. ఆకథల్ని విరగడచేయాలి వాటిఆరోగ్యం తెలుసుకోగోరువారు ఫోన్ మోగిస్తునేవుంటారు అప్పుడే రిజెక్ట్‌చేసే పథకం వేస్తున్నాడు సంపాదకుడు.

ఆగంతకురాలు నాల్గువేపులా చూసింది ఎడిటర్ మీద దృష్టినిలిపింది సంపాదకుడు మురారి మంచిగా అడిగాడు,

నేను మీకేమిచేయగలను నాకిచ్చిన అధికారం చాలా చిన్నది అసలు అధికారులు రాజపోషకులని వినేవుంటారు.

నాకథ వేయురూ! పాఠకులను పట్టిచదివించేట్టు ఉత్కంఠ కలిగించేట్టు రచించాను ఫ్రెండ్లీగానవ్వుమొహం పెట్టింది వెలి

గల చేతిసంచీ విడదీసి ప్రచురణకొరకు అని వ్రాసివున్న పై కాగితం కింద చిరునామా చూసింది ఆకాగితాలకట్టను సంపాద కున కందుబాటులో ఉంచింది, సంపాదకమహాశయుడు, పర స్త్రీని కన్నెత్తిచూడగూడదన్నట్టు బల్లమీదున్న కథలదొంతర కిందికి నేర్పుగానెట్టాడు బుద్ధిమంతునిలాగా చూశాడు.

ఎడిటర్ అన్న బల్లవంకచూసింది నిరంజని.

అబొత్తి ప్రెస్‌కి వెళ్తుందనుకుంటాను సార్ కాని పెద్దాదే దాదాపు రెండడుగుల యెత్తువ్వాడి పంపను, వేయము అని నోటితో అనేబదులు చేతితో చెప్పారే పోనీదయచేసి యేమి చేస్తే నాకథ అబొత్తి పైకి యెక్కుతుందో సెలవీయండి ప్లీజ్ అని దణ్ణం పెట్టింది నిరంజని

జాలిగా చూశాడు మురారి జిగురంటుకున్నట్టు చూశాడు అంతలోనే మొహం విప్పారింది.

నేను వేయాలనుకుంటున్న పథకానికి ఈ అగంతకు రాలైన రచయిత్రి బీజంవేసింది థాంక్‌గాడ్! అనుకున్నాడు.

సమయానికి అపద్బాంధవుడల్లె నౌకరొచ్చాడు.

శీనూ అలావెళ్ళి అఫ్లాస్కులో కాఫీపోయించి తీసుకురా. నవ్వా సేవించు నవ్వుతూ పదినోటు బల్లమీదుంచాడు.

నౌకరు శీనప్ప దణ్ణంపారేసి. ఫోనుచేసిపేరు చేయాలని చెప్పివచ్చాను సార్ మనిషిని పంపిస్తున్నామన్నారుసార్. అని నోటుందుకుని ఫ్లాస్కు అందుకుని వెళ్లిపోయాడు. మురారి తలపూపాడు.

మూడోవ్యక్తిగానీ, సంపాదకవర్గంలోని మరొకరుగానీ లేక పోవటం గమనించి మురారి వూపిరి పీల్చుకున్నాడు.

మీపేరు తెలుగు వారపత్రికలో చూసుకోవాలని అంత ఉబలాటంగావుంటే, నేని చెప్పినది చేసి చూపాలి బిజినెస్ మొహం పెట్టిచూశాడు మురారి.

అలాగే చెప్పండి చేసి చూపగలనేమో చూడాలి నావల్ల ఒనగూడేదైతే తప్పక చేస్తా. ఇచ్చి పుచ్చుకుంటే గౌరతపోదు ప్రోత్సహిస్తూ ఆదుర్దాగా అడిగింది,

కాఫీ వచ్చేసింది ప్లాస్కుబల్లమీదుంచాడు శీనప్ప ట్రే రెండు కప్పులు సాసర్లు అమిర్చాడు.

నేను పైకి పోయి అన్నీ ఆర్డర్లో వుంచాలిసార్ అన్నాడు

పొమ్మని తలూపాడు మురారి శీను మెట్లికి వెళ్ళిపోయాడు అటు చూసి నిట్టూర్చాడు మురారి కాఫీ రెండుకప్పుల్లోకి వం చాడు అవిర్లుకక్కుతూ నెస్కేఫ్‌వాసన నురగావచ్చాయి.

తీసుకోండి ఒకటి అమెవేపు జరిపాడు.

థాంక్స్ అని అందుకున్నది చెప్పరూ? గుర్తుచేసింది మురారి కాఫీసిప్ చేయసాగాడు.

రొక్కంతో పనిలేదులెండి చేయితడి చేయక్కర్లేదు మీరేం చేయాలంటే మాఅబ్బాయిని నవ్వించాలి. అన్నాడు.

ఐసీ నవ్వడా? యెన్నాళ్లైందీ నవ్వి? కారణం తెలుసు కోవచ్చా? పని చేసి చూపాలిగా. అన్నాది కాఫీ చప్పరిస్తూ

తెలుసుకోవచ్చు. మావాడికి షాక్ అఫ్టర్ షాక్ తాకినై. మొదటిషాక్ ఎంపరర్ అక్బర్‌కొడుకు సలీమ్‌లాగా ముక్కు మొహం యెరగనిదాన్ని టికానా లేనిదాన్ని తెచ్చి సింహాసనం మీద కూచోబెడతానన్నాడు అర్థమైందీ?

అయింది కాసేండి అన్నాది కాఫీ గుటకలేస్తు, నేను గుడ్లు పెట్టుకుచూశాను వాళ్ళమ్మ ఆ అనామకురాలికి గోరికట్టించా లనుకోలేదుగానీ, ససేమిరా అన్నది అంతగారం చేసినతల్లి అలా శరిస్తుందని వూహించలేకపోయాడు బిడ్డ మనశాఖకాక పోగా మతమేవేరుట శివంగిలాగా లేచింది

దానికి నేను గంజికాచి పోయలా రెండుపూట్లా వండి వార్చాలా పడ కేసి పెట్టాలా ఇంత బతుకుబతికి, యింటి వెన కాల చచ్చినట్టు డోహుకుమ్ అనాలా నానగానాబెం యిచ్చే యాలా అని మెఱుపులూ పురుముఁలూ వేసింది దిమ్మరపోయాడు బిడ్డ ఏకైకసంతానం వంశోద్ధారకుడు మౌనంగా చూశాడు.

అషాక్ నించి తేరుకోకముందే మరోషాక్‌తాకింది, పట్ క్లాస్‌వస్తుందనీ, రాంకొస్తుందనీ, రిసెర్చ్ చేసుకు నేందుకు స్కాలర్‌షిప్ వస్తుందనీ, వూహిస్తుంటే. వాడి సయానామేనమా వచ్చి తప్పాడని చెప్పాడు పేపర్లోనంబరూలేదు యూనివర్సి టీలో ఫ్రేమ్‌లోవాడిపేరు లేదని. వచ్చినపని అయిపోయినట్టు వెళ్లిపోయడు మేనమామ కూచున్నవాడు కూచున్నట్టే బిగుసుకు పోయాడు బిడ్డ మాటా పలుకూలేదు నవ్వటంమాట దేముడెరుగు పేర్లు తారుమారయామెమో అనుకున్నాను గుచ్చి గుచ్చి అడి

గితే తల అడ్డంగావూపి వెళ్ళిపోయాడంతే అని కళ్లజోడుతీసి కళ్లద్దుకున్నాడు త్తరీయంతో హృదయభారం తగ్గినట్టుచూశాడు, నిట్టూర్చాడు మురారి

సగమేపూర్తిచేసింది నిరంజని కప్పుసాసరూ బల్లమీదుంచింది.

యెక్కడ నవ్వించాలీ? ఆఫీసులోనా, మీయింట్లోనా?

అదిమీకేవదిలేస్తా మేడమ్ నేను పెద్దమనిషిని

యెంతుంటుంది వయస్సు బిడ్డకి అన్నదాలోచిస్తూ

పహిలా పచ్చీస్.

చూపులకెలావుంటాడూ?

దివ్యమంగళవిగ్రహం కాని యిపుడు మందకొడిగాకని పిస్తాడు అసలు మనం చెప్పేది చెవినవేసుకుంటున్నాడా లేదా అనుమానమే అన్నాడు విచారంగా ఇప్పుడు వాడిసంగతి ప్రాబ్లమ్‌లాగా అయింది అన్నాడు నిరాశతో.

మీప్రాబ్లమ్ నేనేయెందుకు సాల్వుచేయాలీ తెలుసుకుందాము అని కప్పుసాసరు అందుకున్నది నిరంజని

మరొకరికలితిగాలేదు మాకసలేచాతగాలేదు లావాదేవీల వల్లగౌరతపోదంటిరే మీరునాతో పనిబడి వచ్చారు నేను నాపని అప్పగించాను అలా అంటూ తలొంచుకుని కాఫీ పూర్తిచేశాడు.

నిరంజనీ అడుగునకొంచెం కాఫీవదలి, నాగరకతచూపి కాఫీకప్పు సాసరూ బల్లమీదుంచింది.

లాయర్ని తెచ్చి ఒప్పందం వ్రాయిలచుకుందామా! అని లేచి నిలబడి చేతిసంచీ అందుకున్నది.

ఇంకాయెందరితో చెప్పుకోవాలి మేడమ్ మాటంటేమాటే మురారికి మనసుకొంత తేలికైంది కనీసం గోడువినేమనిషి అందింది కళ్లజోడు పైనించిచూచాడు రచయిత్రిని.

నలభై యభై మధ్య వుండచ్చు వయస్సు అనుకున్నాడు

నమస్తే మళ్లా కలుసుకుందాము వెళ్లిపోయింది.

## 2

మురారి పోటికి పంపబడిన కథానికలను, నవలలను, తిప్పిపంపేకార్యక్రమంలో మునిగి, చిరునామాలు వ్రాపిచోట్లం టిస్తున్నాడు తమరచనలు తిప్పిపంపగోరే రచయితలు స్టాంపులు కవర్లు జతపరచిపంపుతారు అదోకసౌకర్యం దమయంతీ స్వయంవరం అనేది ఒకఆట దమయంతి, నలునేవరించాలని ముందే నిర్ణయించుకున్న బహుమతికి నిక్‌నేమ్ దమయంతి అని నవ్వుతాడు మురారి.

సంపాదకవర్గంలోని కొద్దిమంది సంపాదకులు, కూర్చిలలో కూచుని సంకేతభాషలో మాట్లాడు తున్నారు కళ్లతోమాట్లాడు కుంటున్నారు.

నిరంజని ఆఫీసులోకొస్తూనే నాకథవేయరూ? అన్నది. అక్కడున్నవారందరినీ అవలోకించింది.

అలాకూచోండి అన్నాడు మురారి

వచ్చినామె హెవీమేకప్ చూసి, కనుముక్కుతీరు చూసి, సహాయ సంపాదకుడు సినీస్టారేమో అనుకున్నాడు అపోసి

యేటెడ్ సంపాదకుడేమో యెన్నిలక్ష్మీవస్తువులు వాడినా నాకళ్లద్దాలామె వయస్సురిలీప్ చేస్తున్నాయి అర్ధశతాబ్దంచూసి వుండచ్చు. 'అనుకున్నడు సెలెక్టకమిటీ మెంబరేమో యేజింగ్ బ్యూటీ అనుకున్నాడు ఒకవర్గీయుడేమో మిడిలేజ్డ్ డియర్ అనుకున్నాడు స్వయంగా వచ్చిందే మాముఖ్య సంపాదక మహాశయుడు మురారి యీామెను డ్రైవర్ట్ చేయలేదంటే, యేదోకథ వుందన్న మాట పరిశాకించాడేమో అనుకున్నాడు.

వరుసక్రమంలో పంపుతాము ప్రెస్కి, మీవంటివారింతా వున్నారు మురారి తలెత్తకుండా అన్నాడు.

వరుసక్రమంలో యెన్నివెళ్ళనై యీవారం? నారచన క్యూలో యెంత వెనకవున్నదీ? నవ్వుతూనే అడిగింది.

మీరెంత ప్రోగ్రెస్ సంపాయించారూ మీపనిలో?

సారీసర్ నేనూ యెంత వ్యవధానమిస్తారో అడగటం మరిచిపోయాను మీరింటికి వెళ్ళగానే పరిశీలించలేదూ,

అక్కడున్న వారికి సంకేతభాష అర్ధంగాలేదు,

మీరు వచ్చికనపడి చెప్పిపోతూ వుంటారని తలచి సమయనిర్ధారణచేయలేదు అన్నాడు మురారి తలెత్తకుండనే,

ఐసీ గుంభనంగా మాట్లాడుతున్నారంటే, అందరెదుటా ప్రోగ్రెస్ కార్డు చదవమంటున్నారంటే, అభ్యంతరలేదన్న మాట యెంతవరకు వచ్చిందంటే. ముందు మొద్దువక్కలాగా వుండే మొహంకొంత చైతన్యంపొందింది. దయ్యుష చూపు పోయి నాభుక నిశ్చలంగా సింపతీ చూపుతున్నట్టు చూస్తున్నాడు

తల చెరిగిందేమోనని చేతిసంచీలోని చిన్నిగుండ్రని అద్దం తీసిచూసుకున్నది మళ్లా బాగ్‌లోపెట్టుకున్నాది చేతితో తలమీద రాచుకున్నది.

మీకు మంచితెలుగు రాదని అనిపిస్తున్నది, రచన స్టాండర్డ్ యెట్లావున్నదో మరి అన్నాడు మురారి.

జుట్టుకి రంగేసిందేమో! ఒకవెంట్రుకా నెరవకుండా వుంటుందా? అనుకున్నాడు సహాయసంపాదకుడు.

విగ్గేమో! చాలానేర్పుగా అమర్చుకున్నది అనుకున్నాడు మరొకడు.

మీతెగులు బావుందా? అన్నది నిరంజని కళ్లు పైకెత్తి కళ్లబోడు పైనించి చూశాడు మురారి.

అలా అనేంత చనవిచ్చారా ఆవిడకీ? అనిచూశారు కుర్చీలలో వున్నవారంతా ఉండబట్టలేక ముఖ్యసంపాదకుని వంక చూశారు తల అడ్డంగా తిప్పి; చేతిలోపెన్‌తో ఆమెవేపే చూపాడు మురారి అంటే తానివ్వలేదన. ఆమేతీసుకున్నదనీ అర్థం.

మేము బోమా! అన్నటు చేయితిప్పి అడిగాడు సహాయ సంపాదకుడు.

నౌకరు పోస్టుకెళ్లేవన్నీ సంచీలో సద్దేశాడు.

నిరంజని అందర్నీ పురుగుల్ని చూసినట్టు చూసింది.

ఝెవరూ ముఖ్య సంపాదకుల వారిని వదిలికెళ్లాక్కర్లేదండీ నేనేబోతా ఆయనకి నానుడుబేరం నాకుచేతగాదేమో మీరునేర్పండి నానుడుబేరం నాకు చేతే మీప్రాబ్లమ్ త్వరగా

సాల్వ్ కావాలరిటీ నాకథ గభిక్కిన బొత్తి పైకి యొగిరికూచో వాలి వరుసక్రమం లేదు వల్లకాడూలేదు ఖబడ్దార్ సంపాదకమహాశయా! కాలేజీలు తీయబోతున్నారు ఇంటర్వ్యూలూ, అడ్మిషన్లు జరుగుతాయి తర్జనితో బెదిరిస్తూ నిష్క్రమించింది నిరంజని ఆమెతోపాటీ ఆమె సెంటువాసనా వెళ్ళిపోయింది,

## 3

దౌలతున్నీసా మానసికవ్యాధులు కుదర్చటంలో నిపుణత సింపాయించింది విదేశంలోగూడా తర్ఫీదు పొందివచ్చింది ఆమెతన నర్సింగ్‌హోమ్‌లో కన్సల్టేషన్‌రూమ్‌లో కూచునివున్నది పొద్దూకవస్తున్నది ఆరుగంటలైంది యెక్కువమంది పేషంట్సు లేరురూమ్‌లో వాళ్లు చెప్పేదివింటున్నది డాక్టరమ్మ

నిరంజని వచ్చింది దౌలతున్నీసా,

కూచోషితృమా యోగా క్లాసెస్‌కి అటెండ్‌కావాలి రెండు పూటలా అని చెప్తున్నా మరికాసేపిని వున్నావారిని వంపేసింది దౌలత్.

నువ్వు నావద్దకు తెచ్చిన పేషంటుకి, కొద్దిగా బిపి వున్నది విజన్ అంతబాగాలేదు షార్ట్‌సైట్ వచ్చింది కళ్లద్దాలు వాడితే సరిఅవుతుంది వయస్సు తక్కువగదా కుదిరిపోతుంది. అవిరెండూ కుదరగానే థెరపీ అప్లైచేద్దాము పూర్తిగా నార్మల్సీ వస్తుంది అన్నాది.

యేంథేరపీ కుర్చీలోకూచునడిగింది నిరంజని.

వాళ్లమ్మ అంతబ్లంట్‌గా నొప్పించటంమేగాక ససేమిరా అన్నప్పుడు, ముందే వూహించలేకపోయాడు గనక బిగుసుకు పోయాడు బిడ్డ తప్పాడని సయానా మేనమామ చెప్పినప్పుడు షాక్‌మీదషాక్ తాకింది ఫ్రీజ్ అయినాడు బిడ్డ హానిమాస్ కని పెట్టినట్టు షాక్ వల్ల అలా అయినాడుగనక మళ్లాషాక్‌తాకిస్తే నయమై నార్మల్ లైఫ్ లీడ్‌చేస్తాడు. తల్లి దండ్రులు చెప్పేది గ్రహిస్తాడు. అని భరోసా యిస్తున్నట్లు చెప్పింది. ఆలోచిస్తూ వుండిపోయిన నిరంజని, ఆఁహాఁ! అలాగా! సరే అపుడుబాగా అర్థమైంది షాక్ వదిలించాలంటే మళ్లాషాక్ తాకించాలి ట్రైచేస్తా ఐస్పెషలిస్టు తెలుసు కళ్లద్దాలు యివాళేవేయిస్తా బి.పి కిమందు రాసిస్తే ప్రిస్క్రిప్షన్ నేనేఫాలో అవుతూ వాడుతాను సహజంగా బుద్ధిమంతుడేనేమో మరీగారంచేస్తే లోకజ్ఞానం అలవడలేదేమో ఒక్కడే సంతానమైతే అదే యిబ్బంది.

అతని బాధ్యత నీనెత్తిమీద కెందు కెక్కింది?

మీవారపత్రికలో నాకథ వేయరా? అని అడిగితే మా అబ్బాయిని నవ్విస్తే వేస్తానన్నాడు తండ్రి ఆయనే సంపాదక మహాశయుడు అదిట్లా జటిలసమస్యలాగా అవుతుందనుకోలేదు కొంతమంది పిల్లలు ముంగిలాగావుంటారు. ఆటైపేమో టాకిల్ చేయలేనా అనుకున్నాను.

ఒక కథకి యింతవిలువా? చిత్రమే అన్నదిడాక్టరు.

ఏ అన్నవాడు బి అనాలి, ఒకటి పత్రికలో పడేట్టు చేస్తినా యింకా యింకావేయమంటుంది కీర్తివస్తుందని బుట్ట దాఖల్ చేయాలనుకున్నాడేమో సంపాదకమహాశయుడు పోస్టు

ద్వారా కన్న లాచీయింగ్ వల్ల పనినెరవేర్చుకుందామని చూశాను. అనిలేచింది నిరంజని.

4

కాలుగాలిన పిల్లిలాగా పచార్లుచేస్తున్నాడు మురారి.

అయ్యో వార్ని చేయబోతే కోతైందని మనపుత్రరత్నం ఆరచయిత కి తోక పీకుడుగాడుగా అయినాడు యేంచేద్దాం. యేదేవునికైనా నీలాలిస్తామని మొక్కుకుందామా? యేదైవా మీదుకడదామా అన్నాడు.

పెళ్లాం సుభద్ర మీదంతా హాస్యల శలవలేగా ఆమెవెంట తిరగనివ్వండి ఆమె వంచిస్తున్నదంటున్నారా? మనమడి యీడున్న వాడిని తన వెంటేసుకు తిరుగుతున్నదీ. బాగుచేసి నవ్విస్తానని మాటిచ్చినామె ఆమె అని నవ్వింది.

అంతవయస్సుంటుందా ఆరచయిత్రికి అని విడ్డూరపడి నట్టు అభినయం పట్టాడు మురారి.

కొంతమంది వయస్సు అంచనావేయటం సులభంగాదు కాయపారుమనిషి అంటారు. వాళ్లు చెప్పించేనమ్మాలి!

ఆమె చెప్పలేదు నేనడగలేదు ముందు జిడ్డులాగా పట్టు కున్న మనిషిని వదిలించుకోటమెట్లా అని ఆలోచిస్తుంటే ఆమే, పోనీయేదైనా పనిచెప్పండి చేయగలనేమో చూస్తాను అన్నది అంటే యిదివ్వదని అర్థమై. అని రూపాయినాణెం బొటన వేలితోచూపుడు వేలితో యెగరేయటం అభినయించాడు మురారి ఆమెకి వరపతీ, సమర్థతావున్నాయేమోనని, అవి

వెచ్చిస్తుందనే ఆశతో మనపత్రరత్నం ప్రస్తుత పరిస్థితి చెప్పి వాడిని వప్పిస్తే, మీకథ వారపత్రికలో వ డేట్టు చూస్తా అన్నాను. అంటే అప్పుడే లేచి వ్రాయత్నిస్తా అంటూ, వయసు లోవున్న పిల్లలాగా యెగురుకుంటూ వెళ్ళిపోయింది, నిజంగానే వాడి సంగతిచూస్తుందనుకోలేదు వాడి వయస్సడగాంగానే గ్రహించాల్సింది. వాడిని మోహించిందేమో వలలో వేసు కుంటుందేమో. నా ఆస్తి అంతా ఆవిడకి దఖలు పడుతుందేమో అలాచెప్తూసంకటంలో పడ్డవానిలాగా చూశాడు నేరక అవని చెప్పానే, ఆమెకథ ప్రెస్‌కిపంపితే సరిపోయేది అని దుఃఖం అభినయించాడు మురారి,

సుభద్ర మొగుడి అభినయం చూసి పకపకా నవ్వింది, కళ్లలోకి నీళ్లు వచ్చినై కళ్లు తుడుచుకుని

మీహాస్యం హద్దు మీరుతున్నది ఆవిడమీకంటె పెద్దదే వాడినిమోహించటమేమిటి? యెంతలేదన్నా యేడోపడి చివరి కొచ్చేసి వుండాలని నాఅంచనా మంచిపోషణా, వ్యాయామం, విశ్రాంతి, చీకూచింతా లేకపోవటం తనకిష్టమైన యావత్రి పెట్టుకోటం, మనిషికి హుషారూ చలాకీతనం యిస్తాయి!

యావత్రి అంటే అనడిగాడు మురారి

వ్యాపకం ఇంతేనా తెలుగుపత్రికసంపాదకుని స్టాండర్టూ అని నవ్వింది సుభద్ర.

నీకామె వివరాలెలా తెలుసు అని కోపంగాచూశాడు

నా కదోహాబీ ఆమెహాబీ రచనలు చేయటం ఆమెమనింటి కొచ్చింది. పతీ యెలా తెలుసో? డోర్‌బెల్ వినిపించగానే మీరే

వచ్చివుండాలనుకొని తలుపుతీశాను పరిచయమన్నా చేసుకోకుండా యింట్లోవున్నారా సంపాదక మహాశయులు? అనన్నా అడక్కుండా ముక్కుకు సూటిగా ముఖ్యాంశంయెత్తింది. మీ యింటో నాటు బాంబువేసి మీపుత్రరత్నం మెంటల్‌హెల్తు డిస్టర్బ్ చేసిన, మీసోదరుని చిరునామా కావాలి మరియు మీరు తప్పుగా అనుకోకపోతే, ఆసోదరుని సైకాలజీ రెండుముక్కల్లో చెప్పాలి అన్నది కళ్లద్దాలపైనించి చూసింది నవ్వింది ముత్యాలలాగా మెరస్తున్నవి ఫాల్స్‌టీత్ అని అప్పుడే గ్రహించాను.

నా సోదరుడా? యెవరిసెత్తిన చెయ్యిపెడదామా, యెవరి మధ్య పేచీలు పెడదామా, పెద్దలకు పెట్టగా పేచీలతలపాగ, అన్నట్లు చూస్తూవుంటాడు అదీ మన స్తత్త్వం అన్నాను వెయిటిమినిట్! అవిలోనికిపోబోతే ఆపేసింది చేయిపట్టుకుని.

నోనో మేడమ్ మేముపోవాల, నాకోసం వెయిట్ చేస్తున్నారు కారులో నాస్నేహితురాండ్రు. అన్నది.

అయితే గుర్తుంటుందా, వ్రాసుకుంటారా? అంటుండగానే చటుక్కున పెన్సిలూ నోట్‌బుక్కు బైటికి తెచ్చింది గారడీలాగా చెప్పండి అన్నది. చెప్పాను అడ్రస్ వ్రాసుకున్నది.

థాంక్స్ యూ ఆరె ఆనెస్ట్‌లేడీ దాపరికంలేదు అని వెళ్ళిపోయింది కారు చక్రంముందుకూచున్నది మళ్లానవ్వింది.

మురారి తన ముంజేతి గడియారాన్ని కన్సల్ట్‌చేశాడు వెల వెల పోయాడు.

యేమైంది గడియారం ఆగిపోయిందా? గుండాగినట్లు చూస్తున్నారు. అని నవ్వించాలని చూసింది.

నీకు నవ్వేచా వస్తుంది సుభా। టైమ్‌చూడు పదికావస్తున్నాది పుత్రరత్నం కొంప చేరలేదు యెక్కడెక్కడ తిరుగుతున్నాడో ఆమెతో ఆమెకౌగిట్లోకెళ్లాడేమో వచార్లుచేస్తూఅన్నాడు

ఇవాళ శనివారమేగా రాత్రికి పిండంలేదు ఒక్కపొద్దు. బ్రిడ్జూ టీ పోదాంరండి తిరిగొచ్చికుద్దాము మీబోజయ్ ఫ్రెండు పోతవిగ్రహం లాగా వుండే పోతరాజు వాళ్లింటి పేరు నూకే? తిరుపతి వెళ్తూ తన మారుతీకారు షెడ్డులోవుంచి వాడుకంటూ వుండండి వారాని కల్లావచ్చేసి తీసికెళ్తా అని యిగ్నిషక్‌కీసిచ్చి షెడుమూసి వెళ్లాడు ఆమెకథ వారపత్రికలో వేయమని రికమెండ్ చేస్తూ వుంటాడే అయాన రాజపోషకుడు గూడాను అని కలకలానవ్వింది.

ఛత్ అటువంటివి నువ్వుతెలుసుకోరాదు అది వ్యాపార విషయం అని చిరచిరలాడి కొరకరాచూశాడు మురారి.

సాహిత్యం వ్యాపారమా? సరస్వతీ ఆరాధనంటిరే.

ష్యూర్‌థింగ్ ష్యూర్ థింగ్ తిండితిప్పలూ చూసేదంతా వ్యాపారమే నీవ్యాపారం వంటింటి వరకే పరిమితం ప్రైవేట్ ఎంటర్‌ప్రైజెస్ నాకు డ్రైవింగ్ రాదెలా సుభా।

నా కొచ్చుసార్ మీరు తెలుగుమహాసభలకు స్టేట్స్‌కి వెళ్లినప్పుడు ఆలస్యంగావచ్చారు. సైట్‌సీయింగ్‌కి వెళ్లారేమో అప్పుడు నేను డ్రైవింగ్ స్కూల్ కెళ్ళిడ్రైవింగ్ లెసన్స్ తీసుకున్నాను కుమారరత్నం గూడా తోడొచ్చాడు లైసెన్సుతెచ్చాడు నాబిడ్డ మెకానిజం నేర్చాము అని గర్వంగా చూసింది.

సరేపద అన్నాడుగానీ మురారి మళ్లా సంశయంలో పడ్డాడు.

వెతకటమెలా? అని అయోమయంగా చూశాడు.

బలారూర్ తిరిగొద్దాము అని ప్రోత్సాహమిచ్చింది.

హుషారొచ్చింది మురారికి సుభద్రరెక్క పట్టుకుని తాళాలేవీ? అన్నాడు.

## 5

ఇక్కడాపు సుభా! బాగాలైట్లు వెలుగుతున్నాయి అద్దాల కిటికీలూ ఇదేమైనా ప్రమదావన మేమో లోపలివారు కని పిస్తున్నారు యేమైనా డ్రామావేస్తున్నారేమో బయటనిలబడి చూద్దాము ఆహ్వానం లేదుఖర్మ అని నుదురుకొట్టుకున్నాడు మురారి నువ్వు మెంబరువు కావూ? అన్నాడు మురారి.

సుభద్రచాకింగ్ చేసి కార్లాపుకునే గీతలున్న చోటుకు తీసికెళ్ళి కారాపింది ఇద్దరూదిగారు కారుమూసి అద్దాలు పైకెత్తి తాళం వేసి కీస్ పర్సులోవేసుకున్నది.

ఇద్దరూ పిల్లుల్లాగా యెడమవేపు వెళ్లారు తాము యితరులకు కనపడని చోట చీకట్లో నిలబడ్డారు కిటికీగుండాలోపలి డ్రామా బాగా కనబడుతున్నది.

ఆశ్చర్యం! అద్దరూ ఒకరిమొహాలొకరు చూసుకున్నారు వెదుకబోయినతీగ కాలికితాకినట్లు ఫీల్ అయ్యారిద్దరూ ముఖాలు విప్పారాయి తమపుత్రరత్నం ఒకకుషన్‌కుర్చిలో సుఖాసీనుడై వున్నాడు కళ్లద్దాలు ధరించాడు లైటింగ్‌బాగుంది కళ్లజోడు ఫ్రేమ్ మెరుస్తున్నాది నలగని సూటూ నిగ నిగలాడే క్రాపూ

నల్లని బూట్లూ వన్నె తెచ్చాయి నవమన్మథునిలాగా వున్నాడు రీసెప్షినిచ్చే పెళ్లికొడుకులాగావున్నాడు

ఒక వక్కగా కుషన్ కుర్చీలో డాక్టరమ్మ గాబోలు కూచుని వున్నది. వక్కగబల్ల దానిమీద రక్తాపోటు చూసే యంత్రం, స్టెతెస్కోపూవున్నాయి బల్లకివతలగా మరోకుషన్ కుర్చీదానిలో ఒకయువతి విచారంగా చూస్తూకూచుని వున్నది. చదువు కున్న మ్మాయిలాగే వున్నది. సాధారణదుస్తులూ మంచిరంగు. ఇటూ అటూ తిరుగుతూ నిరంజని తనపోర్షన్ వల్లిస్తున్న నటి లాగా యేదో చెపుతున్నాది హెవీమేకప్ హైహీల్సు మంచిచీరా జాకెట్టు మితంగా నగలూ.

దామోదర్! మీ ఆరోగ్యం చక్కటడింది. చెకప్ చేసే చెప్పింది. డాక్టరమ్మ యూఆర్‌లక్కీ మీపుణ్యంఫచ్చింది త్వరగా రికవర్ అయారు ఐయామ్‌గ్గాడ్ ఇపుడు జీనియస్‌లాగా కనబడుతున్నారు. స్పెక్ట్సకు మేలు చేశాయి. ఇంకొక్కథెరపి అప్లైచేశానంటే దేవుడు మేలుచేస్తే మీకు తాకిన షాక్ విరగడై పోవాలి మీ మీదెంతో భ్రిమకలిగింది. మధురంగానవ్వుతూ వాలుచూపులూ వోరచూపులూ. దొంగచూపులూ చూసింది నిరంజని.

అదేం మాట్లాడటం మేడమ్ మీకున్నవయస్సుకి. ఆ కులుకూ, అచూపులూ తగివున్నాయా మేడమ్ మీవయస్సును మీరవమానిస్తున్నారు నెరిసినజుట్టే గౌరవమిస్తుది. రంగేస్తే మాత్రం నమ్ముతారా. మనస్సులోనైనా నవ్వుతారు యెంత లేదన్నా, యెంతదాచి చెప్పినా మీకుషష్ఠ్యబ్ధి పూర్తి యెప్పుడో

అయిపోయిందని నావూహ, యెంతవయస్సు దాచారోకనుగొం దామా? అని నవ్వుతున్నాడు దామోదరం.

అదుగో మీమొహాన నవ్వు వెలిసింది నేనుగెలిచాను నెగ్గాను నా నిజమైనవయస్సు తెలుసు కోవాలనుందా డియర్ దామోదర్! అని వూగిపోతూ అహహా అని నవ్వితే, ఫాల్సెటీత్ రెండుసెట్లూ కిందబడ్డాయి ఆమెకి చిన్నతనంగా తోచలేదు. తీసి తుడిచితన చేతిపంచీలో భద్రం చేసింది.

కోతి పిల్ల ఆడుతుంటే చూస్తునవ్వుతున్నట్టు నవ్వుతు న్నాడు దామోదరం

షాక్ థెరపీ, షాక్ థెరపీ అప్లైచేస్తున్నా జాగర్తగా వినండి దామోదర్! నా వయస్సు కనుగొనాలని వున్నదా మిస్టర్ దామోదర్! నాటెడే మోర్‌దాన్ యెయిటీ నేడు నా బర్త్ డే అందుకే యింత సంతోషం, అలంకారం! షాక్‌తాకిందా మిస్టర్ దామోదరం జీనియస్! షాక్ యిస్తున్నా జీనియస్, గ్రాండ్ ఛెయిల్డ్ దామోదర్! మీకు యెమ్మెస్సి ఫస్టొచ్చింది అంతేనా! సెకండ్‌రాంకు నేను మీ ఆచార్యునికలుసుకుని మేమిద్ద రం రెడ్‌కా స్ట్ మెంబర్స్‌ము. నీపేపర్లు రివాల్యూ చేయమని అడుగుదామనివెళ్తే, తిగకదిలిస్తే డొంకంతా కదలింది యెం దుకు రివాల్యూయేషన్! అని ఆశ్చర్యపోయాడు మీఆచార్యుడు ఫస్టవస్తున్నదని సంబరపడుతుంటే తప్పొడని వార్తవచ్చింది అన్నా ప్రొఫెసరు తెల్లబోయాడు దామోదరం తప్పటమేమిటి! ఇదివాడి మేనమామ చేసినఘనకార్యం అయివుంటుంది ఫస్ట్ క్లాసొచ్చిందే నాశిష్యునికీ రాంకుగూడానూ ఆమేనమామ రోగ్

దుర్యోధనునికున్నంత జెలసీవున్నది యేదో ట్రిక్ చేశాడను కుంటా నంబర్ ప్రెస్‌కి వెళ్ళకుండా చేసివుండాలి బులెటిన్ బోర్డ్ మీద వ్రాయబడకుండా అడ్డుపడి వుండాలి వాళ్ళింటికెళ్ళి అక్కాబావా మేనల్లుని డంగ్ చేయగలిగిన వాడెంతకైనా తగును బావడబ్బు వదలడని యిలా యేడిపించీ కసితీర్చుకుని వుంటాడు ఆఫీస్‌బోయ్‌చేత అంతా బైటికి కక్కిస్తా ఆమేనమామ ఆఫీసులో తారట్లాడుతుంటే గమనించానుగాని, యింతకుక్కితు దనుకోలేదు నిరంజనీ! రాస్కెల్! లుచ్ఛా! బద్మాష్ నీమేన మామ అంటూ దిండులు తొక్కుతుంటే దామోదరం బాగానవ్వి చప్పట్లుకొట్లాడు వా! వా! శాబాష్! అన్నాడు లేవబోయాడు కూచో కూచో, దామోదర్ అని నిలబడింది నిరంజని.

సూయిసైడ్ కమిటీ చేసే ఆలోచనవచ్చింది సుమండీ నామానసికబాధను మేఘాన్ని పింజలు పింజలుచేసి యెగర గొట్టేసినట్టుచేశారు మేడమ్ మీరుణమెలా తీర్చుకుంటానో అని కర్చిఫ్‌తో కళ్లు తుడుచుకున్నాడు దామోదరం.

నీకు తప్పక స్కాలర్‌షిప్ వస్తుందని భరోసాయిచ్చారు మీ ప్రొఫెసరు విదేశయానం చేయచ్చన్నారు ఋణమా? పెద్ద మాటీవాడారు అయినాతీర్చాలనుంటే ఇఫ్‌దేరీజెలికదేరీజెరే తీర్చే యచ్చు ఈబొమ్మటిని చూశారా దామోదర్! బియస్సీఫస్టక్లాస్ కొట్టింది పేరు మాణిక్యం మీయింటి వెనుక యింట్లోవుండేవారు వీరి కుటుంబం బదిలీ అయి వెళ్ళిపోయారు మాణిక్యం పేరుకి తగ్గటే వున్నదిగదూ ఏకైకసంతానం తల్లిదండ్రులకి కళ్లద్దాల లోంచి చూడండి మరులుగొన్నది రామసరిసిజనీపై అని పాడి

అభినయించింది నిరంజని ఆ మెప్పు అబ్బాయి బి యస్సి అమ్మాయి చూపులు కలిశాయి నిరంజని అందుకున్నది.

యెదుట బడటానికి సిగ్గు తాలెటర్ రాయటాని దడా పక్క చూపులన్నా బరపుతారేమోనని యెదురుచూసిందిగాని నిరాశే యెదురైంది బెంగబెంగగా, పిచ్చ పిచ్చగా అయి చిక్కి పోయింది చక్కనమ్మ చిక్కినా బావుంటుంది గదూ దీనిని పాణి గ్రహణం చేశావంటే నీకోసం ప్రాణాలివ్వటానికైనా రెడీ యే కర్రియాద్వ్యర్థకరీ అని నాఋణమూ తీరుతుంది ఇది నామేన గోకలి మనుమరాలే బిడ్డా! హాస్టల్ భోజనం పడక నాదగ్గరే వుంటున్నది యాడాద నించీనూ అంటూ షోగ్గా విగ్గుతీసి బల్లమీదుంచింది నెరిసిన జుట్టు బుజాలమీదపడింది సీక్రెట్ యియర్ ఫోన్ తొలగించి దామోదరాని కందించింది

థ్రిల్లర్ సినిమా చూస్తున్నట్టుండిపోయాడు దామోదరం

టెయిల్‌పీసున్నది దామోదరం చేదుమందు తాగినట్టు నా కథవిను చిన్నదే మీలో దయాగుణము దాగివున్నది అది పైకిరావాలి మనలోదాగివున్న ప్రతిభను పైకితేవటాని కొక్కొక్కరు కారణమౌతారు. నేను రచనలు చేస్తూ మిడిలేజ్‌లో వెడ్డింగ్ వెలిగించాను, పరపతి గలవాడినని గప్పాలుకొట్టిన నా హజ్‌బెండు, నీ పరపతి పుష్‌చేయి యీరచన సీరియల్‌గా వేయించు అని అడిగితే, యింకాబాగా రాయాలి, యింకాబాగా రాయాలని అనేవాడుగాని, పత్రికా ప్రపంచంలో నాకు పరపతి లేదనలేదు చివరికుంచి థ్రిల్లర్ రచించి మెప్పిస్తే దామోదర్! పబ్లిష్ చేయిస్తాననక, శోభనం చేసుకుంటావా? అని వాటేసుకుని

ముద్దులు కురిపించాడా మగడు అని అభినయంతో సహచెప్తుంటే దామోదరం పకాపక నవ్వసాగాడు.

ఇపుడు నాకు థాంక్స్ చెప్పినా వినపడదు క్లియర్‌టోన్ లేదుగదూ మీచేతిలోవున్నది ఇంటికెళ్ళి మీ అమ్మనాన్నతో చెప్పాలి మాణిక్యానికి పుడకెసిపెట్టక్కర్లేదు నీనగనాణెం యివ్వక్కర్లేదు అనటా అని అని దూరంగా నిలబడింది నిరంజని.

డాక్టరమ్మ లేచి నిలబడింది.

మైడియర్ నిరంజనీ నిన్ను మెచ్చాల్సిందే నీవిచ్చిన షాక్ థెరపీవల్ల నాపేషంటె దామోదర్ బాగా రికవరయారు, చూడు మొహమెంత తేటగావుండి తేజస్సువచ్చిందో నేనిక వెళ్తాను అని తన వస్తువులందుకున్నది దౌలత్.

కిటికీ దగ్గర నిలబడి యీడ్రామా చూసిన దంపతులు, గుట్టు చప్పుడు కాకుండా వెళ్ళిపోయి తమకారులో దూరారు.

ఆమె రచన నావారపత్రికలో వే యా ల్సి ం దే అనుకున్నాడు సంపాదక మహాశయుడు,

## 6

నాకథవేయరూ! అంటూ పత్రికా ఆఫీసులో కొచ్చింది నిరంజని,

కూచోండి మేడమ్ మీకోరిక నెరవేరింది అని తెలుగు వారపత్రిక నిరంజని ముందుంచాడు మురారి సంపాదక మహాశయుడు.

కుర్చీలో కూచుని పేజీలు తిరగేస్తున్నది నిరంజని,

యూ ఆరె సోషల్‌వర్కర్‌నకు రైటర్ మోడమ్ మీరు చెల్లించినమూల్యానికి నెక్స్ట్ రచన వేస్తాము అని నవ్వ గలిగాడు మురారి.

వరుసక్రమలో ప్రెస్‌కి వెళ్లాల్సిన బొత్తి పైకి నారచన గెంతి పైకెకుందన్నమాట థాంక్స్ గుడ్‌బై పొగడ్తకు ధన్యవాదాలు అంటుండగా వెడ్డింగ్ ఇన్విటేషన్ అందించాడు మురారి దామోదరం వెడ్స్ మాణిక్యం అనే అక్షరాలు చదువుతూ ఆఫీసు వదిలింది నిరంజని.